సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 22, జనవరి 2026

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



2 లో..

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
- సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు
- రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా
- రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

2 లో..






**ఖమ్మం సూర్య బ్యూరో :** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

## కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

- అధిష్టానం నిర్ణయమే ఫైనల్
- సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.



2 లో..



కొత్తగూడెం, సూర్య, (మేజర్ న్యూస్)- పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు .

## కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరు పెంచిన సిపిఐ

- రామవరం 6డివిషన్ల విస్తృత సమావేశం
- రామవరం డివిజన్లలో మరింత పట్టు సాదించాలి
  : సాబీర్ పాషా



2 లో..

## సింగరేణిలో "సైట్ విజిట్" విధానాన్ని రద్దు చేయాలి

- సైట్ విజిట్ విధానం ద్వారా పొందిన కాంట్రాక్టులను రద్దు చేయాలి
- సింగరేణిలో జరుగుతున్న ద అవకతవకలను ఆపాలి
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా
- జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, మాజీమంత్రి వనమా



2 లో..

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

## ఆశ్రమ పాఠశాల సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా పాఠశాల పరిసరాల్లో రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు సౌకర్యవంతమైన, భద్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు దశలవారీగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్ ,ఎం.పి.ఓ వెంకటేశ్వర్లు ఐటిడిఏ ఉ ఈఈ మధుకర్, ఐటిడిఏ ఉ ఏఈ ఐవిఎన్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు,ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు రహీం పాషా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ కుమార్,విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య,వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కృష్ణవేణి , శ్వేతన్, పాషా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలమూరు రాజు గారు, జివి, కుర్రం రవి , బానోత్ లక్ష్మణ్, పాతూరీ వెంకన్న, భోగినేని వరలక్ష్మి, రామ్ రెడ్డి,ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం, ఖాజా గౌస్ మొయినుద్దీన్ విస్తృత ప్రచారం



**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్) –**
ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏడవ వార్డు నందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ ఎండి కాజా గౌస్ మొయినుద్దీన్ లు విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని గల్లీలలో తిరుగుతూ గడపగడపను తట్టి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించామని, ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, రైతుబంధు తదితర పథకాలను ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో పార్టీ నిలిచిపోయిందని అన్నారు. కాజా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూఏడవ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఓటు వేసే బాధ్యతను మనం తీసుకుంటే అభివృద్ధి బాధ్యతను ఎమ్మెల్యే కనకన్న తీసుకొని మన వార్డును అన్ని విధాల తీర్చిదిద్దుతారని అన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల సమస్య ను గురించి ఎమ్మెల్యే తో చెప్పానని త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావాహులు ఎండి ఇబ్రహీం, గోపగాని రాజు గౌడ్, పర్రె శీను తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోరం, ఖాజా గౌస్ మొయినుద్దీన్ విస్తృత ప్రచారం

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్) –**

ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏడవ వార్డు నందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ ఎండి కాజా గౌస్ మొయినుద్దీన్ లు విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని గల్లీలలో తిరుగుతూ గడపగడపను తట్టి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించామని, ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, రైతుబంధు తదితర పథకాలను ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో పార్టీ నిలిచిపోయిందని అన్నారు. కాజా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూఏడవ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఓటు వేసే బాధ్యతను మనం తీసుకుంటే అభివృద్ధి బాధ్యతను ఎమ్మెల్యే కనకన్న తీసుకొని మన వార్డును అన్ని విధాల తీర్చిదిద్దుతారని అన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల సమస్య ను గురించి ఎమ్మెల్యే తో చెప్పానని త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావాహులు ఎండి ఇబ్రహీం, గోపగాని రాజు గౌడ్, పర్రె శీను తదితరులు పాల్గొన్నారు.



## అశ్వరావుపేట మండలంలో పులి సంచారం

**–ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**– ఎస్ హెచ్ ఓ యయాతి రాజు**



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) అశ్వరావుపేట మండలంలోని కావడి గుండ్ల గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల గ్రామ సమీప అటవీ ప్రాంతంలో పులి ఆవుల పై దాడి చేసినట్లు మరియు పులి అడుగుజాడలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావద్దని పోలీసు అధికారులు సూచించారు. పశువులను మేతకు తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే వారు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, పులి కదలికలపై నిఘా పెంచినట్లు తెలిపారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## ఘనంగా రాధిక స్కూల్ వార్షిక క్రీడలు

**–విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి**

**–ఈ. బయ్యారం ఎస్సై సురేష్**






మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)– ఏడూళ్ళబయ్యారం క్రాస్ రోడ్లోని రాధిక పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడూళ్ళ బయ్యారం ఎస్సై పి సురేష్ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు ఆయనకు కవాతుతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి తమ గురువులను గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాధిక స్కూల్ వార్షికోత్సవ 2026 క్రీడలను పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాధిక విద్యాసంస్థల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్స్ చింతకుంట జయసింహ రెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ హిమబిందు, పిఈటీ మహేష్, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వావ్ అవార్డ్స్ 2026లో కే ఎల్ ఆర్ న్యూ ఇందిరా ప్రియదర్శిని స్కూల్‌కు రన్నర్-అప్ అవార్డు







పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– పర్యావరణ పరిరక్షణలో ఉత్తమ కృషి చేసిన కె ఎల్ ఆర్ న్యూ ఇందిరా ప్రియదర్శిని స్కూల్ మరో గొప్ప గుర్తింపు సాధించింది. ఈ శ్రీ ఫౌండేషన్ మరియు ఐ టి సి సి ఎస్ ఆర్ వావ్ ప్రాజెక్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న వావ్ అవార్డ్స్ 2026లో, ఎస్ ఎస్ సీ విభాగంలో డ్రై రీసైక్లబుల్ వ్యర్థాల సేకరణలో రన్నర్–అప్ అవార్డుకు న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల ఎంపికైంది. విద్యార్థుల్లో వ్యర్థాల వేర్పాటు పై అవగాహన పెంపొందిస్తూ, పర్యావరణ స్థిరత్వానికి పాఠశాల చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చిన సానుకూల మార్పులు వావ్ ప్రాజెక్ట్ విజయానికి దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు ప్రదానోత్సవం బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరు అయ్యారు. విజేతలందరిని అభినందించారు. ఈ కార్యక్రమానికి కేఎల్ఆర్ సంస్థల సెక్రటరీ కే.సిద్ధార్థ రెడ్డి , ప్రిన్సిపాల్ సుమతి హాజరయ్యారు. నెట్ జీరో లక్ష్య సాధనతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్‌కు ఈ పాఠశాల భాగస్వామ్యం ప్రశంసనీయమని ఛైర్‌పర్సన్ కే. నాగమణి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# సింగరేణిలో అధికార పార్టీ అవినీతిని నిరసిస్తూ బి ఆర్ ఎస్ ధర్నా






ఇల్లందు ఆ సీ, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కి సంబంధించిన టెండర్లలో అవినీతికి పాల్పడుతూ సంస్థను దివాలా తీయిస్తున్న అధికార పార్టీ ఆగడాలను నిరసిస్తూ బిఆర్ఎస్, టి బి జి కే ఎస్ శ్రేణులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాయి. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పిలుపు మేరకు స్థానిక తెలంగాణా తల్లి విగ్రహం వద్ద ఈ ధర్నా ను నిర్వహించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ వ్యవస్థపాక సభ్యులు దిండిగల రాజేందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.రంగనాథ్, వైస్ ప్రసిడెంట్ మొహమ్మద్ జాఫర్, పార్టీ పట్టణ అధ్యక్షులు జబ్బార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను బలోపేతం చేస్తామని కొత్త బావులు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సింగరేణిని గ్లోబల్ సంస్థగా విస్తరించి కీర్తి ప్రతిష్టలు పెంచుతామన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణిని చెదపురుగుల్లా పట్టి పీల్చి పిప్పి చేస్తున్నారనీ ఆరోపించారు. సింగరేణి ఉద్యోగులకు అప్పులతో జీతాలిచ్చే దుస్థితికి దిగజారారని పేర్కొన్నారు. టెండర్లలో పారదర్శకంగా ఉంటుందన్న సింగరేణి ప్రతిష్ట దిగజారేలా తమ బంధువులకు అనుకూలంగా టెండర్ నిబంధనలు మార్చి నైని బ్లాక్ టెండర్లో సైట్ ను సందర్శించాలని, అక్కడి జనరల్ మేనేజర్ అనుమతి తీసుకోవాలని కొత్త నిబంధన పెట్టి టెండర్ వేసే వారి వివరాలు తీసుకొని వారిని బెదిరించి టెండర్లు వేయకుండా చేసి ఆ టెండర్ అధికారా పార్టీ నాయకుకా బంధువులకు వచ్చేలా చేయటంతో సింగరేణి సంస్థ పరువు ప్రతిష్టలను గ్లోబల్ వ్యాప్తంగా దిగజార్చుతున్నారు. అధికారులకు రావాల్సిన పి ఆర్ పి ని కూడా కమీషన్ ఇస్తేనే విడుదల చేస్తామని గత రెండు సంవత్సరాలుగా పెండింగులో పెట్టి అధికారులు ఆందోళనలు, నిరసనలు చేసే దుస్థితికి తీసుకవచ్చారనీ,. డిపెండెంట్ హక్కు మళ్ళీ త్రిషంకు స్వర్గంలో వేలాడుతుందనీ, స్వంతయింటి కల అటకెక్కిందనీ, ఇన్కమ్ టాక్స్ మాఫీ అడ్రస్ లేదనీ, సింగరేణిలో జరిగే అవినీతి అక్రమాలను చూసి కార్మికులు అధికారులు చీకొడుతున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్, టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా 17వ వార్డు టికెట్ కోరిన అక్కిరాజు గణేష్



**ఇల్లెందు,ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లెందు మున్సిపాలిటీ 17వ వార్డు (బీసీ జనరల్) నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ మంజూరు చేయాలని, నాలుగు దశాబ్దాలుగా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అక్కిరాజు గణేష్ పార్టీ అధిష్టానం, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1985 సంవత్సరం నుంచి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై అచంచల విశ్వాసంతో పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్, బీసీ సెల్‌లలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా గత నాలుగు దశాబ్దాలుగా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు. ఇల్లెందు పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలో జరిగిన ప్రతి పార్లమెంటు, శాసనసభ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే తన వ్యక్తిగత గెలుపుగా భావించి, పదవులు, లాభాలపై ఆశ లేకుండా నిస్వార్థంగా పని చేశానని అక్కిరాజు గణేష్ స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ, నాయకత్వం అప్పగించిన ప్రతి బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించానని తెలిపారు. ముఖ్యంగా 17వ వార్డులో ప్రజలతో సామాజిక వర్గ పరంగా బలమైన అనుబంధం కలిగి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించానని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నిర్ణాయకంగా పనిచేసిన కార్యకర్తల్లో తాను ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం 17వ వార్డు బీసీ జనరల్‌గా ఉండటం పట్ల స్పందిస్తూ, బీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ వస్తోందని, అటువంటి పార్టీ సంప్రదాయాలకు అనుగుణంగా నిబద్ధత కలిగిన బీసీ కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిబద్ధ కార్యకర్తలకు గుర్తింపు లభిస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. పార్టీ అధిష్టానం సముచిత నిర్ణయం తీసుకుని, క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన అక్కిరాజు గణేష్, తనకు అవకాశం కల్పించిన యెడల పార్టీ ఆదేశాలకు కట్టుబడి, నాయకత్వ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సంపూర్ణ స్థాయిలో పోరాడతానని స్పష్టం చేశారు.

# కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

**-అధిష్టానం నిర్ణయమే ఫైనల్**
**-సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం**
**-టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.**




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు .

# నర్సాపురంలో సమ్మక్క సారక్క వన దేవతల జాతర ప్రారంభం

-గద్దె లను దర్శించుకున్న ఎంపి వద్దిరాజు రవిచంద్ర,రేగా కాంతారావు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర బుధవారం ప్రారంభమైంది. వన దేవతల జాతరలొ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. జాతర ప్రారంభానికి హాజరైన నాయకులను సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు,పూజారులు ఆదివాసీ గిరిజన సంప్రదాయ డోలు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలతో స్వాగతం పలికారు. జాతరలో భక్తులను ఉత్సాహ పరచేందుకు ఎం పి రవిచంద్ర,రేగా కాంతారావు లు ఆదివాసీ సాంప్రదాయ కొమ్ములు ధరించి డోలు వాయించారు. అనంతరం వన దేవతలను దర్శించుకున్న వద్దిరాజు రవిచంద్ర రేగా కాంతారావు మొక్కులు చెల్లించారు. లకావత్ గిరిబాబు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే సమ్మక్క సారలమ్మ ల జాతరలొ పాల్గొనడం సంతోషకరమన్నారు. గిరిజన దేవతల కరుణతో తెలంగాణలో సకాలంలో వర్షాలు పడి పంటలు సంవృద్ధిగా పండి రైతులందరూ సుఖసంతోషాలు తో ఉండాలని,రాష్ట్ర ప్రజలను వన దేవతలు చల్లగా చూడాలని వేడుకున్నట్లు గిరిబాబు కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, గ్రంధాలయ సంస్థల చైర్మన్ దిండిగాల రాజేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్,లక్కినేని సురేందర్, యదలపల్లి వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, మండల నాయకులు తాళ్లూరి రామారావు,రెడ్డిబోయిన రాము,పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్,కట్రం మోహన్ రావు, ఇల్లంగి తిరుపతి, పదిమళ్ళ రాంబాబు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం భవన స్థలదాత కస్తూరి మల్లమ్మ మృతి



**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పద్మశాలి సంఘం భవనం స్థల దాత కస్తూరి మల్లమ్మ (98) మృతి చెందారు. పద్మశాలి సంఘం భవనానికి స్వర్గీయ కస్తూరి లక్ష్మీనరసింహం, భార్య కస్తూరి కస్తూరి మల్లమ్మ పద్మశాలి సంఘాశీ భవనం నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఉదయం కస్తూరి మల్లమ్మ (98) మృతి చెందారు. భవనానికి స్థలాన్ని వితరణ చేసి తన నిస్వార్థాన్ని చాటుకున్నారని పద్మశాలి సంఘం సమావేశమై వారికి సిద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంగం అధ్యక్షులు ఊసకోయల రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు గడదాసు నాగేశ్వరరావు, కార్యదర్శి గంగుల రఘుబాబు, ఆడెపు శివ నారాయణ మంచి కట్ల శ్రీనివాస్,, దేవులపల్లి విశ్వనాథం విశ్వనాథం తదితరులు సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. కాగా కస్తూరి మల్లమ్మ భర్త ఆయన కస్తూరి లక్ష్మీనరసింహం 1974 నుండి1986 వరకు ఇల్లందు ఈనాడు దినపత్రిక విలేకరిగా కూడా పనిచేశారు.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– నేడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్. లంకపల్లి. వీరభద్రం తెలిపారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
-మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్





ఖమ్మం (సూర్య బ్యూరో):
పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినే షన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టీ-పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర ఒ లు, 55 మంది ఏఆరఒ, 291 మంది పీవో లు, 948 ఓపిఒ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్?స్టి, 10 ఎసస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహ, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాదంతో పెట్రేగి పోతున్న ట్రంప్...

-పాలకుల విధానాలపై ప్రజా చైతన్యం చేయాలి.. సోమయ్య
-రాటుదేలిన పోరాట యోధుడు రేమల బిక్షం..సీపీఎం నేత పీ. సోమయ్య




సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి జనవరి 21ఊయుద్ధోన్మాదం టారీఫ్ పెంచటం వంటి చర్యలతో ప్రపంచం పై అమెరికా అధ్యక్షులు ట్రంపు పెట్రేగి పోతున్నాడని సీపీఎం రాష్ట్ర నాయకులు పీ. సోమయ్య విమర్శించారు.కారేపల్లి మండలం తవిసిబోడు లో కూలి,పోడు పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నాయకులు రేమల బిక్షం సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శికే నరేంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పీ.సోమయ్య మాట్లాడుతూ.. ప్రపంచంలోని సహజ వనరులపై కన్నేసిన అమెరికా,వనరులున్న దేశాలను తన గుప్పెట్లో ఉంచుకోవటానికి బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని అని అన్నారు.భారతదేశం నుంచి వచ్చే వస్తువు లపై టారిఫ్ పెంచుతూ ఇతర దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు పెడుతున్న అమెరికా దూకుడు చర్యలపై ప్రధాని మోదీ మౌనం వహించటం విచారకరమన్నారు .దేశంలో కుల,మత ప్రాంత విభజనతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని విమర్శించారు.దేశ సంపదను అదాని అంబానీలకు కట్టబెడుతున్న నేటి పరిస్థితులలో కమ్యూనిస్టులు ఎర్ర జెండా బలపడాల్సిన సమయంలో రేమల బిక్షం వంటి కామ్రేడ్ని కోల్పోవడం ప్రజా ఉద్యమానికి తీరని లోటు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు కనీస మద్దతు ధర చట్టం లేకపోవడం,ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచే విధంగా పేర్లు మార్చి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం,వందల సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా తెచ్చి పేదల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షమయ్యకు ఇచ్చే నిజమైన నివాళిని అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,భూక్య వీరభద్రం,జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,తూము సుధాకర్,బాదావత్ శ్రీను,నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రేగళ్ల మంగయ్య, ఎనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు,రేమల బాబు,రేమల వీరస్వామి,రేమల్లె జైపాల్,కొర్సా కోటి,సునవత్ వెంకన్న,ఎస్ కే చిన్న సైదులు,దొంతసర్వ లాలయ్య,గ్రామ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....
ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి పిలుపునిచ్చారు. బుధవారం మండాలపాడు, లంకపల్లి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ..25వ తేదీన జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమాజంలో వరకట్నం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మహిళల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలన్నారు. మద్యం అమ్మకాలపై నియంత్రణ కేరళ తరహాలో సమయపాలన ఉండాలన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 2500 పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మర్రి రజిని, తడికమల్ల సునీత, గాయం నాగమణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు

# అంగనవాడీలు సమయపాలన పాటించాలి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పెనుబల్లి మండలం రైతు వేదిక నందు అంగన్వాడీ టీచర్లకు మీటింగ్ ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నిర్మల జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలని ఆరోగ్యలక్ష్మి మెనూ పాటించాలని అన్నారు. పోషణ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రాజెక్టులోని సూపర్వైజర్స్ అందరూ కూడా యాప్స్ గురించి, లబ్ధిదారులకు అన్ని రకాల సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, తల్లాడ ఏ సి పి డి ఓ మూడు మండలాల సూపర్వైజర్లు పెనుబల్లి మండల టీచర్స్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో బీఆరస్ నాయకులు కృష్ణారెడ్డి మృతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి జనవరి 21ఊమండలంలోని గాదెపాడు గ్రామానికి చెందిన బీఆరస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి వయసు(66)సంవత్సరాలు బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో కన్నుమూశారు. ఉదయం నుండి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఇల్లెందు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు..మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.గ్రామ పెద్దగా వ్యవహరించే కృష్ణారెడ్డి అకాల మరణంతో గాదెపాడు పరిసర గ్రామాలలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు (డివి),గాదెపాడులో లతోపాటు నాయకులు పీ.సోమయ్య,భూక్య వీరభద్రం,మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు,ఎండి ఇస్మాయిల్ సందర్శించి తదితరులు నివాళులర్పించారు.

# అరాచక శక్తుల ఆటలు సాగనివ్వం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**– వరంగల్ క్రాస్ రోడ్డులో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

సిపిఐ పునాదితో బలంగా నిర్మితమైన ఈ ప్రాంతంలో అరాచక శక్తుల ఆటలు సాగనివ్వమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, ఏఐవైఎఫ్, నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు . ఈ సందర్భంగా ఇటీవల ఎంబిబిఎస్ సీటు సాధించిన చిట్యాల వెంకన్న కుమార్తె చిట్యాల లక్ష్మికి దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. పదివేలను ఫోన్ పే చేశారు.




అనంతరం ఆయన మాట్లాడు తూ... అధికారం లేకపోయిన ప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా అండగా అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిబద్ధతగా పనిచేస్తున్నట్లు తెలి పారు. పట్టణ ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మాఫి యాలు, అరాచక శక్తులు అడుగు పెట్టాలని చూసిన వాటిని అడ్డుకు న్నామన్నారు. అలా ఇక్కడి ప్రజల ఆస్తులు, మహిళలు , యువతు లకు రక్షణ కవచంగా ఎర్ర జెండా అండగా ఉందన్నారు. కానీ గత కొంతకాలంగా అరాచక శక్తులు మాఫియా పెట్రేగిపోతున్నాయి అన్నారు. భర్త చనిపోయిన ఓ మహిళ ప్లాటుకు దొంగ పత్రాలను సృష్టించి కాజేయాలని చూశారన్నారు. ఈ దుర్మార్గాన్ని కమ్యూనిస్టు పార్టీ సహిం చదని , ఆ మహిళకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం




మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, మహి ళా సంఘం నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లత, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, సిపిఐ జిల్లా సమితి సభ్యు లు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్ ,మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ,మండల సమితి సభ్యులు దండి రంగారావు, పొన్నెకంటి రామకృష్ణ 28, 29, 30 ,31, 32 డివిజన్ల సిపిఐ, ఏఐవైఎఫ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమస్యల పరిష్కారమే ఎఐసిసి లక్ష్యం.. ఎనోస్ కుమార్

**– మండల కమిటీ ఎన్నిక**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రభుత్వం నుంచి క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇంకాను బలమైన సమస్యలు ఉన్నాయనీ వాటి పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోశ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని బుదవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా ప్రార్ధనతో ప్రారంభం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వంనికి విన్నవించమని వాటిపై దృష్టి కేంద్రీకరించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధిలో క్రైస్తవ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని సమాజ హితం కోసం పనిచేస్తూ పాస్టర్లు లోక రక్షకుడైన ప్రభువు నేర్పిన మంచి మార్గంలో నడుస్తూ యువత చెడుమార్గాలకు అలవాటు కాకుండా శాంతియుత మార్గాలపై



బోధన చేస్తామన్నారు.ఈ సమావేశ అనంతరం కొణిజర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పి బెంజిమెన్, ఉపాధ్యక్షులు డిఎం దాసు, ప్రధాన కార్యదర్శి ఇర్మియా జాన్, జాయింట్ సెక్రెటరీ కే సమూయేల్, కోశాధికారి ఏ సాల్మన్ రాజు, సలహాదారులు కే తిమోతి, పి జాన్ పాల్, గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్, మీడియా సెల్ అధ్యక్షులు పి యేషయా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కమిటి నూతన అధ్యక్షులు బెంజి మెన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సంఘానికి పరిష్కారం కావల్సిన పలు సమస్యలున్నాయని సమిష్టి ఆలోచనతో వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో జి జాన్, ఎం మెషక్, వినోద్, దాసు,పలువురు సేవకులు పాల్గొన్నారు.

## జిల్లా సీనియర్ సిపిఎం నాయకులు పొన్నేకంటి పెద్ద సంగయ్య పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు

**–ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం 31 వ వార్డు కి చెందిన సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నేకంటి పెద్ద సంగయ్య బుధవారం రోజు ఉదయం గుండెపోటు తో అకాల మరణం చెందారు. అట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని వారి స్వగృహం ఎదులాపురం నందు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా ఏదిలాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి వారి ఆత్మ కి శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగా వారితో పాటు సిపిఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డిగారు మరియు కాంగ్రెస్ నాయకులు పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్న చారి ఎర్ర శేఖర్ రెడ్డి వెంపటి వెంకన్న గంగపురపు యాదగిరి కళ్లెం శేషి రెడ్డి బీరవెల్లి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రాసన వేడుకకు హాజరైన టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి బుల్లెట్ శ్రీను



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మ జిల్లా అధ్యక్షులు బిక్కు మనవడి అన్న ప్రాసన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి బుల్లెట్ శ్రీను, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ హాజరయ్యారు.



## ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానం తో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి. హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు పునరంకితం : డి. రాజా

**–బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో –జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. –సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ – సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంపగూడెం గ్రామానికి చెందిన చాప వీరస్వామి (69) ద్విచక్ర వాహనాన్ని మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీ తాటిబుచ్చన గూడెం గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది, వీరస్వామి అక్కడికక్కడే మృతి చెందాడని, కంపగూడెం నుండి కొత్తగూడెం (గరీబ్ పేట) వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగిందని, మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి సంఘటన స్థలం వద్దకు చేరుకొని దర్యాప్తు చేపట్టారు . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 17 సంవత్సరాలుగా సామాజిక సేవలందిస్తున్నాం

**–ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నాం**

**–డాక్టర్ కాపమురళీకృష్ణ**



**వైరా సూర్య ఆర్సి :--** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరా లుగా సమాజం లో అత్యంత నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవలు అందించా మని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరించారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన కేశవ రాణి కి బుధవారం సాయిబాబా మందిరంలో రాయితీతో కూడిన కుట్టు మిషన్ ను అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా లయన్స్ క్లబ్ నుండి ఎంతో మందిని ఆదుకున్నామని పేదలను నిరుపేదలను విద్యార్థులను వృద్ధులను చేయూతనందించి కులాలకు మతాలకు అతీతంగా సేవలందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాలు లేని సమాజం చూడటమే లయన్స్ క్లబ్బుల ధ్యేయమని అని అన్నారు 17 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఆర్థికంగా కూడా ఆదుకున్నామని క్లబ్ ద్వారా చదువులో రాణించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ సమాజానికి సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు లయన్స్ క్లబ్ మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎంఆరఫ్ చెక్కుల పంపిణీ

**–ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఈ నెల 22వ తేదీన అనగా గురువారం ( నేడు) ఉదయం 11.00గంటలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆరఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. కావున ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.గమనిక : లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు.తుంబూరు దయాకర్ రెడ్డి,మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తెలిపారు.

# ఆదివాసీ గిరిజన సామజిక వేత్త బచ్చల లక్ష్మయ్య మృతి

**–కిడ్నీ సంభందిత వ్యాధితో గత కొంతకాలంగా అనారోగ్యం**

**–సంతాపం తెలిపిన రాజకీయ,ప్రజాసంఘాల నాయకులు**

**–గిరిజన హక్కుల కొరకు లక్ష్మయ్య ఎనలేని కృషి చేసారని కితాబు**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని నల్లబండ్ల బోడు గ్రామానికి చెందిన గ్రామీణ ఆదివాసీ గిరిజన సామజిక వేత్త,జూలూరుపాడు పరిసర ప్రాంత మండలాల ప్రజలకు సూపరిచితుడు కామ్రేడ్ బచ్చల లక్ష్మయ్య బుధవారం మరణించారు.గత కొంతకాలంగా లక్ష్మయ్య కిడ్నీ సంభంధిత వ్యాధితో అనారోగ్యం చెంది చికిత్స పొందుతు న్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మరణించిన సమాచారం తెలిసిన పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల నాయకులు నల్లబండ బోడు గ్రామంలోని బచ్చల లక్ష్మయ్య నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బచ్చల లక్ష్మయ్య గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకుడిగా ఆదివాసీ గిరిజన సమస్యల పరిష్కారం కొరకు ఎనలేని పోరాటం చేసారని,ఆదివాసీ ప్రజల హక్కుల సాధన కొరకు కృషి చేసారని తెలిపారు.పేద ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో లక్ష్మయ్య ముందుండెవారని తెలిపారు.గొప్ప ఆదివాసీ గిరిజన సామజిక వేత్తను ఈ ప్రాంత ప్రజలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.జూలూరుపాడు మండల కేంద్రంలొ కొమరం భీం విగ్రహ ఏర్పాటు,మండల ఆదివాసీ యువకులను సమీకరించి కొమరం భీమ్ ఫౌండేషన్ మండల కమిటీ ఏర్పాటులో బచ్చల లక్ష్మయ్య ముఖ్యభూమిక పోషించారని, ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలొ ప్రపంచ ఆదివాసి దినోత్సవం, కొమరం భీమ్,బిర్సాముండా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ ఆదివాసి లను ఐక్యం చేయడంలో లక్ష్మయ్య కీలకంగా వ్యవహరించేవారని ఆదివాసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సోడే శ్రీరాములు పేర్కొన్నారు.బచ్చల లక్ష్మయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకా రుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేల్పుల నరసింహారావు,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ భద్రాద్రి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా,కొలిపాక వెంకటేశ్వర్లు, అనంతారం సర్పంచ్ కొరసా రమేష్,పూనెం సూరయ్య,సిద్ధిబోయిన పుల్లా రావు, రామ్మూర్తి, మోహన్, బచ్చల రామకృష్ణ,రాంబాబు,తాటి అరుణ్ కుమార్,మల్కం వీరభద్రం, ఈసాల వెంకటేశ్వర్లు,ముక్తి రమేష్,మడి రవి,తెల్లం మహేష్,ఈర్ప రామారావు,దొడ్డా వెంకటేశ్వర్లు, తురసం నరసింహారావు,ఈసం రాము తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ స్వామి జయంతి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో గల రంగనాయకుల గుట్ట నందు మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా శ్రీ కమర్తపు మురళి ( తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు ) , పెద్దలు జెల్లాలక్ష్మీనారాయణ , కమర్తపు గోపాలరావు , రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ ( 34 డివిజన్ కార్పొరేటర్) పాల్గొన్నారు . మొదట శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో శివుడికి పంచామృతాలతో అభిషే కం చేశారు తర్వాత మార్కండేయ స్వామి పూజ నిర్వ హించడం జరిగింది . ఈ సందర్భంగా మురళి మాటా ్లడుతూ మార్కండేయ స్వామి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనందరం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఐకమత్యంతో ముందుకు సాగాలని తెలిపారు అనంతరం మహిళలకు గిఫ్ట్ మరియు పురుషులకు ఉత్తరియం (కండువా) కప్పి సత్కరించారు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ బండారు శ్రీనివాసరావు రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనా రాయణ పిల్లలు మరి కొండలరావు యువజన విభాగా అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ చందా వీరభద్రం రచ్చ శీను పెంటి వెంకటేశ్వర్లు పంతంగి అశోక్ నక్క అజయ్ మసనం శివ గుర్రం కవి నాగేశ్వరరావు వేణు శీను భాను మేక భీమయ్య మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# సిపిఎం సీనియర్ నాయకులు

**– సంగయ్యకు నివాళులర్పించిన, జాన్ వెస్లీ, బి. వెంకట్, పోతినేని, నున్నా,–పొన్నగంటి సంగయ్య మృతికి సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



21,:సిపియం ఖమ్మం రూరల్ మండల కమిటి సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పొన్నెకంటి సంగయ్య అకాల మరణానికి సిపియంఖమ్మం జిల్లా కమిటి ప్రగాడ సంతాపాన్ని,తన కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తున్నట్లు సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన పొన్నెకంటి సంగయ్య మంగళవారం వారి కుమార్తె నర్సాపూరం లో ఇంటి వద్ద అనారోగ్యంతో మరణించారు.ఆయనమరణ వార్త తెలిసిన అనంతరం వారి మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఖమ్మం సుందరయ్య భవనంలో ఉంచి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ సంగయ్య మొదటి నుండి ఖమ్మం రూరల్ మండలంలో పార్టీ నిర్మాణం లో, అభివృద్ధికి అహర్నిశలు, కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం డివిజన్ ఆఫీసు కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు, ఖమ్మం డివిజన్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని చూశారని తెలిపారు. ప్రధానంగా వ్యవసాయ కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన రాజీలేని పోరాటాలు జరిపారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో పార్టీ నిర్వహించిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. సంఘయ్య మృతి పార్టీకి, ప్రజా కార్మిక సంఘానికి తీరని లోట ని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కృషి చేయాలని కోరారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణ వెంకటేశ్వరరావు బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ, యం. సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం మాదినేని రమేష్ ఎర్ర శ్రీనివాస రావు, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, మడిపల్లి గోపాల్ రావు,జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్,దొంగల తిరుపతి రావు, విష్ణువర్ధన్, తాళ్ల పల్లి కృష్ణ, సుంకర సుధాకర్,బషీర్, మెరుగు రమణ, తరువాత సంగయ్య స్వగ్రామం గ్రామానికి మృత దేహాన్ని తరలించారు.

# సంపన్న వర్గాల పైనే మోడీ ప్రేమ

-మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగడతాం
-మోడీ పాలనలో సంక్లిష్ట స్థితికి దేశం
-ట్రంప్స్ సామ్రాజ్యవాద ధోరణి
-కేరళను కాపాడుకుంటాం- బలాన్ని పెంచుకుంటాం
-మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

మోడీకి ఈ దేశంలో రైతులు, కార్మికుల గురించి పట్టదని ఆయన ప్రేమంతా సంపన్న వర్గాలపైనేనని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తున్నా కనీసం ఖండించలేని స్థితిలో భారత ప్రధాని మోడీ ఉన్నారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసిన తర్వాత ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ప్రదర్శనను, బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. ఈ ఉత్సవాలకు వేదికగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ శాఖలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తూ అత్యంత ప్రమాదకారిగా మారుతున్నారని ఈ సమయంలో వెనుజులాకు తాము మద్దతుగా నిలుస్తున్నామన్నారు. వెనుజులాపై దాడి కేవలం ఆయిల్ సంపద కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయవద్దని భారత్పై ఒత్తిడి తీసుకు వస్తున్నా మోడీ స్పందించడం లేదని నోరు మెదిపే సాహసం కూడా చేయలేకపోతున్నారని రాజా ఆరోపించారు. పాలస్తీనా, వెనుజులాలకు అంతర్జాతీయ మద్దతు పెరుగుతుందన్నారు. భారతదేశాన్ని నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మోడీ చెబుతున్నారని కానీ దేశంలో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆశ్రిత పెట్టుబడిదారి విధానంతో దేశం విచ్ఛిన్నం దిశగా ప్రయత్నిస్తుందని రాజా తెలిపారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులు శ్రామిక జనులను దోపిడీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఇటువంటి సమయంలో ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎయిర్పోర్టులు, ఓడరేవులు, అగ్రికల్చర్, ఎలసి, అణు విద్యుత్ కేంద్రాలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని రాజా తెలిపారు. ఎనరజిఏస్ పథకాన్ని పోరాడి సాధించుకుంటే దానిని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఇందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతునిస్తూ సమ్మె జయప్రదానికి కృషి చేస్తుందన్నారు. సంఘ్ పరివార్ శక్తులు కులాన్ని, మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడతా మన్నారు. సనాతన ధర్మం, మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. మతతత్వ శక్తుల కారణంగా దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన తెలిపారు. గవర్నర్ల




వ్యవస్థను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు స్థానిక ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను గవర్నర్ శాసించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య రంగంలోనూ మతాన్ని చొప్పిస్తున్నారని విద్యా వ్యవస్థను వ్యాపారమయంగా మార్చారని రాజా తెలిపారు. పార్లమెంటును నిర్వీర్యం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారని బిజెపి పాలన ఆర?స?స్ కనుసన్నల్లో సాగుతుందని ఆయన తెలిపారు. దేశంలో లౌకికవాద ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని సమైక్య పోరాటం చేస్తామన్నారు. కేరళను కాపాడుకోవడంతో పాటు త్వరలో ఎన్నికలు జరగనున్న మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో కలిసి వచ్చే శక్తులతో కలిసి బలాన్ని పెంచుకుంటామన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అంటే త్యాగాలు, పోరాటాలేనని ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు, పోరాటాలకు సమాయత్తం అవుతామని రాజా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

-పెరుగుతున్న వ్యవసాయ దిగుమతులతో సంక్షోభంలోకి సాగు రంగం
-ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని -ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ -వ్యతిరేక




విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. -జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు -రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను -రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని -తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా జరిగే బంద్కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 4 వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం ఇవ్వండి

-అనునిత్యం మీకోసం శ్రమిస్తా
-విద్యావంతుడు మేచర్ల నాగరాజు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 21 :



మున్సిపాలిటీ పరిధి యన్ ఎస్ పీ రోడ్డులో నివాసము ఉంటున్న మేచర్ల నాగమల్లేశ్వరరావు మరియమ్మ దంపతుల చిన్న కుమారుడు అయినటువంటి మేచర్ల నాగరాజు విద్యావంతుడు కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ఎరుకుల జాతికి చెందిన నాలుగో వార్డు ఎస్టి ఎరుకలకు (సబ్ కాస్ట్ ఏకలవ్య ఆదివాసి) కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసర రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ను మేచర్ల నాగరాజు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా నాలుగో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికల్లో పోటీ చేయటానికి అవకాశం కల్పించాలని నాగరాజు వారిని కోరారు అనంతరం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగో వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించినట్లయితే ఈ నాలుగవ వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటర్కి అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సాధక బాధల కోసం అనునిత్యం శ్రమిస్తూ వారి అడుగుజాడల్లో నిలుస్తానని నాగరాజు ఆవేదనను వ్యక్తం చేశారు ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం ఉన్న తరుణంలో ఈ అవకాశం మాకు తప్పకుండా కల్పిస్తారని ఆశతో ఉన్నానని నాగరాజు వారిని కోరారు ఏది ఏమైనా ఈ ఒక్కసారి మున్సిపాలిటీకి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా అవకాశం కల్పించి నన్ను మీ బిడ్డగా స్వీకరిస్తారని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న కొప్పుల

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:

భారతీయ జనతా పార్టీ టూ టౌన్ ఉపాధ్యక్షులు కొప్పుల లక్ష్మీ నరసింహారావు బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయంలో యువనాయకుడు డాక్టర్ తుమ్మల యుగేందర్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, 52వ డివిజన్ అధ్యక్షులు గద్దం వెంకటయ్య ఆధ్వర్యంలో కొప్పుల లక్ష్మీ నరసింహారావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా 52వ డివిజన్ నుండి సుమారు 50 మంది కాంగ్రెస్



పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 52 డివిజన్ బీజేపీ బూత్ అధ్యక్షులు కుమ్మరి వీరబాబు, కొప్పుల శ్రీనివాస్, ఫిరంగి శ్రీను, చిరవంగి నాగరాజు, ఆలేటి రవితేజ, బర్ల రవికుమార్, తదితర ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు పిరంగి నరసింహారావు, డివిజన్ సెక్రటరీ గదారి బాబు, డివిజన్ మైనార్టీ సయ్యద్ జిలాని పాష, సుభాని, మహమ్మద్ దస్తగిరి, డివిజన్ ఎస్సీ సెల్ కొట్టె నరేందర్, నాని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
-సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు
-రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ--ఇన్?స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్?లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో484 బస్సుల్లో 320 బస్సుల రీ--ఇన్ స్పెక్షన్ పూర్తయి నట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచే యనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు వున్నారు.














## బ్రాహ్మణులు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

-మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి
-కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి సూచించారు.బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్రాహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానాలు కేటాయించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నటు తెలిపారు.ప్రభుత్వ పథకాలను త్వరలో జరగనున్న కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానాలు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలలో బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు కూడా రేషన్ కార్డు కూడా తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు తీసుకోవాలని అన్నారు. 50 లక్షల మందికి ఉచితంగా ప్రభుత్వం కరెంటు అందిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా సన్న బియ్యంతో పాటు వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతంకు కృషి చేయాలని అన్నారు. వృత్తి ధర్మంతో పాటు సమాజంలో ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి పొందాలని సూచించారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రాహ్మణులు ఏకతాటిపై రావాలని అందుకు వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కమిటీ ప్రతినిధులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్,సంఘ ప్రతినిధులు సాయినాథ్,కె నరసింహారావు,ఉమా ప్రసాద్, నిశాంత్ శర్మ,లావణ్య, లింగమూర్తి నరసింహమూర్తి సర్పంచ్ వెంకటలక్ష్మి వివిధ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు,వడ్డే జగన్, కడియాల నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీపడొద్దు

-చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి సూచించారు.స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు.పోటీలను ప్రారంభించి...విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి... విద్యార్థులను ప్రోత్సాహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు.మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు.అదే విధంగా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు మాదారో మత్స్య పరిశ్రమకు సహకార సంఘం ఉపాధ్యక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ డి బాలాజీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు

- దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు
- జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్య లోపం
- అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం
- ఎసఫ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సెమినార్
- 'భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్ల'ను విశ్లేషించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం



**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికత త్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎసఫ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ' భారత రాజ్యాంగం- ఎదురవుతున్న సవాళ్లు'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా... నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్తో చట్టాలు రూపొందించకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని.... నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ అన్న మాటలను గుర్తు చేశారు.

**లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కుల, మత తత్వాలు**

కులతత్వం, మతతత్వం: రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్?ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు





ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

**రాజ్యాంగానికి స్వతంత్రత లోపం**

ఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోందన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎస?ఫ? పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఎసఫ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## - గుడిమెట్ల రజిత. బాణాలవెంకట్రావమ్మ పిలుపు



**వైరా సూర్య ఆర్సి :--**

హైదరాబాద్ లో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రా వమ్మ పిలుపు నిచ్చారు. హైదరాబాద్లో జరుగు ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్ర దం చేయాలని కోరుతూ వైరా మండలంలోని పలు గ్రామాలను పర్యటిస్తూ ఐద్వా మహిళా సంఘం జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. గన్నవరం గ్రామంలో డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత ఐద్వా జెండాను ఎగురవేశారు. దాచాపురం గ్రామంలో మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ ఐద్వా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు కదలిరావాలని వారు కోరారు. మహిళల హక్కుల కోసం, మహిళల సమస్యల పరిష్కారం కొరకు ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు, సమరశీల పోరాటాలు చేయడం జరిగింది అన్నారు. ఐద్వా మహిళా సంఘం పోరాటాలు ఫలితంగానే కొన్ని హక్కులు సాధించామని, సమస్యలు పరిష్కారం జరిగాయని వారన్నారు. నిత్యం మహిళలపై జరుగుతున్న దాడులు లైంగిక వేధింపులు, అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు విమర్శించారు. హైదరాబాదులో జరిగే జాతీయ మహాసభల్లో మహిళల హక్కులు, సమస్యలపై చర్చించి విధివిధానాలను రూపొందించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళా సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో జరిగే పోరాటాలులో పాల్గొని మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రజాతంత్ర వాదులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గన్నవరం, దాసాపురం కార్యదర్శిలు కారుమంచి నాగమణి, మాగంటి సుందరమ్మ, కారుమంచి అరుణ, కారుమంచి నాగరాణి, సులోచన, మాగంటి భాగ్యమ్మ, అలివేలు, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి..

## - గ్రామీణ వైద్యుల..సంక్షేమ సంఘం బ్రోచర్ను విడుదల చేసిన వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి21ఉ సింగరేణి మం డలంలో ఆరంపీలు పీఎం పీలు వైద్యం పల్లెల్లో ప్రజ లకు నిత్యం అందు బాటులో ఉండి వైద్యం చేసే ఆరంపి, పిఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గ్రామీణ వైద్యులకు సూచించారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో ఈ నెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభకు సంబంధించి బ్రోచర్ను వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాత్రి పగలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిమితికి లోబడి మాత్రమే వైద్యం అందించాలన్నారు.పేద కుటుంబాలకు సాధ్యమైనంత తక్కువ ధరలో వైద్యం అందించాలన్నారు. ఈనెల 25న ఖమ్మంలో జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ వైద్యులందరికీ శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పగడాల మంజుల,నాయకులు బానోతు రామ్మూర్తి,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,మేదరి రాజా, షేక్ షఫీ,తాజుద్దీన్,ఆదెర్ల రాములు,సూరపురెడ్డి కమలాకర్ రెడ్డి,గుగులోతు బిక్షం,సర్పంచులు మేదరి వీర ప్రతాప్,ఈసాల వెంకటేశ్వర్లు, భూక్య బాలు,దండు ప్రవీణ్ కారేపల్లి ఎస్సై బైరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తా





**ఐ ఎన్ టి యు సి జిల్లా మహిళా అధ్యక్షురాలు.. మీనాక్షి ఎంపిక**

కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)- ఐ ఎన్ టి యు సి సింగరేణి వ్యాప్తంగా బలోపేతం చేస్తానని కార్మికుల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా ఉద్యమాలు చేపట్టి కార్మికుల పక్షాన పోరాడుతానని కొదురుపాక మీనాక్షి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నూతనంగా ఐఎన్టీయూసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గా మీనాక్షి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తాను పనిచేస్తున్నానని తనపై నమ్మకం ఉంచి నూతనంగా ఐఎన్టియుసి జిల్లా బాధ్యతలను మహిళా పక్షాన చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణిలో కార్మికుల పక్షాన పోరాడేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడంలో తాను ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం ఐఎన్ టి యు సి ముఖ్య నేతల చేతుల మీదుగా జిల్లా అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జలీల్ సింగరేణి లేబర్ కోల్మెన్స్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్ పీతాంబర్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు శనగ రామచంద్రరావు బీసీ సంఘం జిల్లా కార్యదర్శి సమ్మయ్య అభిషేక్ మహేష్ ఎం వీరభద్రం పుష్పలత చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా డబ్ల్యూపి ఎస్ అండ్ జి ఏ వార్షికోత్సవం




కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ )- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్సిఓఏ క్లబ్ నందు మంగళవారం డబ్ల్యూ పి ఎస్ అండ్ జిఏ వార్షికోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత ఆయన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి, రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు, కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు, ఆటలు పరదర్శకంగా విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు, డబల్యూపిఎస్అండ్ జిఏ టీమ్ సభ్యులను అభినందించారు.అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విబాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి.×× ను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు మరియు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ఓటు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, ఎం. మురళీ, యూ.అభిలాష్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, మరియు స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# సి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) తెలంగాణ రాష్ట్ర 23 మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని స్థానిక కెవైకెఆర్ వై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొంటూ అనేక విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించిన పిడిఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం పట్టణంలో జనవరి 23,24,25 తేదీల్లో జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అది దేశ విద్య రంగానికి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, బిజెపి ప్రభుత్వం మతోన్మాద తిరోగమన భావాజాలాన్ని విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో జొప్పించి వారి మెదళ్లను మొద్దు బార్చి ప్రగతి నిరోధకులుగా తయారు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పరిశోధక విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్పులు ప్రతియేటా తగ్గిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో బిజెపి రాజకీయ జోక్యంతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఎన్టీఏ నిర్వహించే కామన్ యూనివర్సిటీ పీజీ ఎంట్రన్స్ పరీక్షలలో పేద విద్యార్థుల నుండి పెద్ద మొత్తంలో ఎంట్రన్స్ ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎన్టిఏ నిర్వహించే పరీక్షల ఫలితాల్లో హేతుబద్ధత లేదని, అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయికరంను ప్రోత్సహిస్తుందన్నారు. ఎన్టీఏ వంటి సంస్థతో అధికారాలు మరింత కేంద్రీకృతమవ్వడంతో భవిష్యత్తులో అధికార దుర్వినియోగంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కానందన్నారు. యుజిసి అధికార పార్టీ జేబుసంస్థగా మారిందని, కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కు కేటాయించే నిధులు ప్రతియేటా తగ్గిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో కనీసం రెండు శాతం కూడా నిధులు కేటాయించడం లేదని, పాలకుల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో శేఖర్, సాగర్, శైలజ, ప్రవళిక, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

# పడమట నర్సాపురం గ్రామంలో మినీ మేడారం జాతర ప్రారంభం

**జాతరను ప్రారంభించిన ఎస్సై బాదావత్ రవి**

**కట్టుదిట్టమైన భద్రతతో పుట్ట బంగారం తెచ్చిన పూజారులు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని పడమటి నరసాపురం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ల మినీ మేడారం జాతర బుధవారం ప్రారంభమైంది.సమ్మక్క సారలమ్మ జాతరను జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి లాంఛనంగా ప్రారంభించారు.అత్యంత కట్టుదిట్టమైన భద్రతల నడుమ పుట్ట బంగారాన్ని ఆదివాసి పూజారులుగద్దెల వద్దకు తీసుకువచ్చారు.గ్రామ ప్రజలు గిరిజన సంప్రదాయ నృత్యాలతో డోలు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా అమ్మవార్ల జాతరలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారి,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, మండల అధికారులు, ప్రజాపతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు పిఆర్పి ను వెంటనే చెల్లించాలి

**- బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ )- సింగరేణి కాలరీస్ అధికారులకు పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి ఆర్ పి) ని వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమిరిశెట్టి నాగేశ్వరరావు బుధవారం జరిగిన అత్యవసర సమావేశ డిమాండ్ చేశారు.సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తిలో కార్మికులు, అధికారుల పాత్ర చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. గడచిన సంవత్సరాలలో సింగరేణిలో ప్రతి సంవత్సరం లాభాలు పెరుగుతూ వస్తున్నాయని, దీనికి ముఖ్య కారణం కార్మికులు, అధికారులు యొక్క శ్రమ ఎంతో ఉన్నదని వివరించారు. అధికారులకు ప్రతి సంవత్సరం లాభాలలో, ఉత్పత్తి ఉత్పాదకతను బట్టి పిఆర్పిని అధికారులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కానీ సింగరేణి కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలలో అనగా 2022-23, 2023-24, 2024-25 సంవత్సరంలకు గాను పి ఆర్ పి చెల్లించడంలో మేనేజ్మెంట్ జాప్యం చేయుచున్నదని వ్యాఖ్యానించారు. పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే అనేది అధికారుల వేతన ఒప్పందంలో ఒక భాగము కానీ అదనపు ఆర్థిక ప్రయోజనం కాదని వివరించారు. కోల్ ఇండియాలో అధికారులకు ఏ ఆర్థిక సంవత్సరం పిఆర్పిని అదే సంవత్సరం చెల్లించుచున్నారని తెలిపారు.కావున సింగరేణి యాజమాన్యం, అధికారులకు వెంటనే పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ చేయాలనే బిసి అండ్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. సింగరేణిలో 60 శాతం మంది బీసీ, ఓబీసీ, అధికారుల యొక్క కృషి, లాభాలార్జించటంలో వారి ప్రాముఖ్యత ఎంతో ఉందని పేర్కొన్నారు.కాబట్టి వెంటనే పి ఆర్ పి చెల్లించాలని,బీసీ, ఓబీసీ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో సెక్రెటరీ ఎన్ రమేష్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

